15 నుంచి జగనన్న సురక్ష సర్వే

ప్రజాశక్తి - తిరుపతి టౌన్

సెప్టెంబర్ 15 నుండి ప్రారంభమయ్యి 45 రోజులపాటు నిర్వహిస్తున్న 'జగనన్న ఆరో సురక్ష" కార్యక్రమమును సద్వినియోగం చేసుకోవాలని తిరుపతి నగరపాలక సంస్థ కమిషనర్ హరిత గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి నాయకత్వంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం రాష్ట్రంలోని దాదాపు 90శాతం గృహాలకు అనేక సంక్షేమ కార్యక్రమాలను చేపట్టిందన్నారు. నగరపాలక సంస్థ పరిధిలోగల 103 సచివాలయములో గల 1,11,527 నివాసాల్లోని 4,11,686 మంది జనాభాకు ప్రతి కుటుంబ సభ్యున్ని వారి ఇంటి వద్దకే వెళ్ళి 2022 మంది వాలంటీర్లు, 101 మంది హెల్త్ సెక్రటేరీలు, 98 మంది ఆశ వర్కర్లు సెప్టెంబర్ 15 నుండి 45 రోజుల పాటు డోర్ టు డోర్ క్యాంపైనింగ్ లో మీ ఇంటి వద్దకే వచ్చి వ్యాధులకు సంబంధించి పరీక్షలు నిర్వహించడం జరుగుతుందన్నారు. రక్త పోటు, షుగర్, మలేరియా, డెంగ్యూ, మూత్ర, హిమోగ్లోబిన్, గళ్ళ పరీక్షలు నిర్వహించిన తరువాత ఈనెల30 నుంచి అక్టోబర్ 27 వరకు ఆయా వార్డు పరిధిలో జగనన్న ఆరోగ్య సురక్ష క్యాంపులు నిర్వహించనున్నట్లు తెలిపారు.

నాడునేడు నిధులతో అందంగా కనిపిస్తున్న పాఠశాల

మండలంలో 64 మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలు, నాలుగు ప్రాథమికోన్నత పాఠశాలలు ఉన్నాయి. పాఠశాలల్లో మొత్తం 3202 మంది విద్యార్థులు ఉన్నారు. వీరికి విద్యబుద్దులు నేర్పుటకు 108 మంది ఉపాధ్యాయులు ఉండవలసి ఉండగా ప్రస్తుతం 90మంది ఉపాధ్యాయులు ఉన్నారు. 18మంది ఉపాధ్యాయుల పోస్టులను భర్తీ చేయాల్సి ఉంది. 20 మంది విద్యార్థులకు ఒక ఉపాధ్యాయుడు చొప్పున నాలుగు సబ్జెక్టులకు ఒకే ఉపాధ్యాయులతో విద్యాబుద్ధులు నేర్పాల్సిన పరిస్థితులు నెలకొన్నాయి. దీంతో ఉపాధ్యాయులు ఒత్తిడికి గురవుతున్నారు.

జగన్ మామయ్యా...

నాడు-నేడు సరే... ఉపాధ్యాయులేరి..?

ప్రజాశక్తి - ఓజిలి

జగన్ మామయ్య చెప్పింది నిజం.. నాడు-నేడుతో పాఠశాలలు కార్పొరేట్‌ను తలదన్నేలా ఉన్నాయి.. చుట్టూ ప్రహరీగోడ, విశాలమైన మైదానం.. అందమైన పెయింటింగ్‌లతో తరగతి గదులు.. పచ్చదనంతో పాఠశాలలు చాలా బాగున్నాయి.. అయితే ఉపాధ్యాయులు లేకుండా అందమైన భవనాల్లో 'అమ్మఒడి' కిట్లు ఒళ్లో పెట్టుకుని విద్యార్థులు కూర్చుని వస్తున్నారు. విద్యార్థులకు సరిపడా టీచర్లు లేకపోవడంతో పాఠాల్లో వెనకబడిపోతున్నామని, ఇప్పటికే పాఠశాలలు తెరచి మూడు నెలలయ్యిందని, ఉపాధ్యాయులు లేక పాఠ్యాంశాలు అర్థం కావడం లేదని విద్యార్థులు, వారి తల్లిదండ్రులు వాపోతున్నారు.

ప్రాథమిక విద్య అనేది రాజ్యాంగం కల్పించిన హక్కు. ప్రతి చిన్నారికీ విద్యనందించే బాధ్యత పాలకులపై ఉంది. ఆ దిశగా విద్యార్థులకు విద్య సౌకర్యాలు కల్పించి విద్యాబుద్ధులు నేర్పించాలి. పాలకులు మాత్రం ఆ దిశగా దృష్టి సారించకుండా నిర్లక్ష్యం చేయడం వల్ల ప్రాథమిక విద్యావ్యవస్థ నిర్వీర్యమయ్యే ప్రమాదం ఏర్పడిపోతుందని పలువురు వాపోతున్నారు. మండలంలో నాడు-నేడు కింద సుమారుగా రూ.కోట్లాది రూపాయల వ్యయంతో ప్రభుత్వ పాఠశాల భవనాలు నిర్మాణాలతో పాటు పాత భవనాల మరమ్మతుల పనులు కూడా జరుగుతున్నాయి. విద్యార్థులకు కావాల్సిన మౌలిక సదుపాయాల కల్పనకు ప్రభుత్వం నిధులు వెచ్చించింది. భవన నిర్మాణాలు మాట సరే కానీ పాఠశాలలో విద్యార్థులకు విద్యాబుద్ధులు నేర్పే ఉపాధ్యాయులు ఏరి అన్న ప్రశ్న ప్రజలలో తలెత్తుతోంది. విద్యార్థులకు సబ్జెక్టులపై పూర్తి అవగాహన లేక విద్యార్థులు వెనుకబడి పోతున్నారని విద్యార్థుల తల్లిదండ్రులు వాపోతున్నారు. ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల సంఖ్యకు అనుగుణంగా రాష్ట్ర ప్రభుత్వం ఉపాధ్యాయులను నియమించకపోవడం పట్ల మెరుగైన విద్యకు విద్యార్థులు దూరమవుతున్నారని విద్యార్థుల, తల్లిదండ్రులు ఆవేదన చెందుతున్నారు. పేద పిల్లల విద్య పట్ల చిన్నచూపు సమంజసం కాదంటూ పలువురు నిలదీస్తున్నారు. ప్రైవేట్ పాఠశాలల్లో ఒక్కొక సబ్జెక్టుకు ఒక్కొక్క ఉపాధ్యాయులతో విద్యాబుద్ధులు నిర్వహిస్తున్నారు. ప్రైవేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు మెరుగైన విద్యను అందించేందుకు ఒప్పంద ప్రతిపాదన మీద రాష్ట్ర ప్రభుత్వం ఉపాధ్యాయులను నియమిస్తే విద్యార్థులకు మెరుగైన విద్యతోపాటు నిరుద్యోగులకు ఉపాధి కల్పించినట్లు ఉంటుందని ఆ దశగా రాష్ట్ర ప్రభుత్వం కార్యాచరణ చేపట్టాలని విద్యార్థుల తల్లిదండ్రులు కోరుకుంటున్నారు.

తిరుపతిలో డబుల్ డెక్కర్ బస్సు

గంగమ్మ ఆలయంలో ప్రత్యేక పూజలు

ప్రజాశక్తి - తిరుపతి బ్యూరో

డబుల్ డెక్కర్ ట్రయల్‌రన్

తిరుపతి నగర డిప్యూటీ మేయర్ భూమన అభినయ్‌రెడ్డి చొరవతో తిరుపతి ఎలక్ట్రికల్ డబుల్ డెక్కర్ బస్సు అందుబాటులోకి వచ్చింది. ఇండియన్ మేడ్ ఫుల్ ఎలక్ట్రికల్ డబుల్ డెక్కర్ బస్ గురువారం మధ్యాహ్నం తిరుపతి శివార్లకు చేరుకోగానే భూమన అభినయ్ ఆధ్వర్యంలో ఎదురెళ్లారు. తిరుపతి తాతయ్య గుంట గంగమ్మ ఆలయంలో పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా భూమన అభినయ్‌రెడ్డి మాట్లాడుతూ గంగమ్మతల్లి ఆశిస్సులతో తిరుపతి అన్ని విధాలా అభివృద్ధి చెందుతోందన్నారు. తిరుపతి ప్రజారవాణా వ్యవస్థలో ఇది మరో ముందడుగని అన్నారు. అవసరాలను బట్టి భవిష్యత్‌లో మరిన్ని డబుల్ డెక్కర్ బస్సులను అందుబాటులోకి తెస్తామని చెప్పారు. ప్రయోగాత్మకంగా ఒక బస్సును అందుబాటులోకి తెచ్చామని, ప్రజా స్పందన బాగుంటే భవిష్యత్‌లో మరిన్ని డబుల్ డెక్కర్ బస్సులను తీసుకొచ్చే అంశాన్ని నగర పాలక సంస్థ పరిశీలిస్తుందని చెప్పారు.

తిరుపతిలో పరుగులు తీసిన డబుల్‌డెక్కర్

తిరుపతి స్మార్ట్ సిటీ పథకంలో రెండు కోట్ల 31 లక్షలతో డబుల్ డెక్కర్ బస్సును కొనుగోలు చేశారు. గురువారం ఆర్టిసి అధికారులకు ఈ బస్సును అందజేశారు. తాతయ్య గుంట గంగమ్మ ఆలయంలో పూజలు నిర్వహించారు. అనంతరం తిరుపతి 150 బైపాస్ రోడ్డు మీదుగా దీన్ని ట్రయల్ రన్ నిర్వహించారు. అక్కడినుంచి కరకంబాడి రోడ్డు తిరుమల బైపాస్ రోడ్ ట్రయల్ రన్ నిర్వహించినట్లు ఆర్టిసి అధికారులు పేర్కొన్నారు. త్వరలో తిరుపతి ప్రజలకు ఈ బస్సు అందుబాటులో తీసుకురానున్నారు. డబుల్ డెక్కర్ బస్సు ఇప్పటికే ముంబై ,హైదరాబాదులో యాత్రికుల కోసం నడుపుతూ ఉన్నారు. తిరుపతి వచ్చేవారి కోసం ఈ బస్సు నడపాలని భావిస్తున్నారు

'బాబుతో నేనుంటా'...!

తిరుపతిలో రెండో రోజు

రెండో రోజూ రిలేదీక్ష

దీక్షాశిబిరాల్లో జనసేన సైతం

ప్రజాశక్తి - యంత్రాంగం

'చంద్రబాబుతో నేనుంటా' అంటూ టిడిపి శ్రేణులు రెండో రోజూ రిలే దీక్షలు కొనసాగించాయి. గురువారం జనసేన నాయకులు సైతం దీక్షా శిబిరాల వద్దకు విచ్చేసి మద్దతు ప్రకటించారు. టిడిపి, జనసేన కలిసి పోటీ చేస్తాయని అధినేత పవన్‌కల్యాణ్‌ప్రకటించిన నేపథ్యంలో జనసేన కార్యకర్తలు దీక్షా శిబిరాల వద్దకు చేరుకుని ఆనందం వ్యక్తంచేశారు. వెంకటగిరి, తలకోనల్లో చంద్రబాబుకు అంతా మంచే జరగాలంటే పూజలు నిర్వహించారు. తిరుపతి కార్పొరేషన్ కార్యాలయం వద్ద రిలేదీక్ష కొనసాగింది.

వెంకటగిరిలో... త్రిభువని సెంటర్లో రిలేనిరాహారదీక్ష చేపట్టారు. తెలుగు యువత ఉపాధ్యక్షులు కెవికె ప్రసాద్, సత్యనారాయణ, బీరం రాజేశ్వరరావు, పప్పు చంద్రమోహన్‌రెడ్డి, తోట కృష్ణయ్య, చాముండి రాధమ్మ పాల్గొన్నారు.పాలకేంద్రం సెంటర్లో ఉన్న టిడిపి కార్యాలయంలో డాక్టర్ మస్తాన్‌యాదవ్ ఛారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో చండీయాగం నిర్వహించారు. **వెదురుకుప్పంలో..** గంగాధర్ నెల్లూరు దీక్షా శిబిరంలో వెదురుకుప్పం మండల మాజీ అధ్యక్షులు మోహన్ మురళి, గుండయ్య, బిఎం రవి పాల్గొన్నారు. నల్లకండువాలతో నిరసన తెలిపారు. **పుత్తూరు టౌన్‌లో..** టిడిపితో కలిసి నడవాలని పవన్‌కల్యాణ్ నిర్ణయించడంతో టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి గాలి గోపీనాథ్ హర్షం ప్రకటించారు. **రేణిగుంటలో..** పాత చెక్‌పోస్టు వద్ద బొజ్జల సుధీర్‌రెడ్డి, బొజ్జల రిషితరెడ్డి, మాజీ ఎంఎల్‌ఎ ఎస్సీవి నాయుడు దీక్షలో పాల్గొన్నారు. టిడిపి అద్యక్షులు నరసింహయాదవ్, కేంద్ర మాజీ మంత్రి పనబాక లక్ష్మి విచ్చేశారు. **గూడూరులో..** పెళ్లకూరు శ్రీనివాసులురెడ్డి ముఖ్య అతిథిగారెండో రోజు దీక్షల్లో పాల్గొన్నారు. పాశం సునీల్‌కుమార్ మాట్లాడుతూ ఓటమి భయంతో జగన్ ప్రభుత్వం కుట్రలు చేస్తోందన్నారు. స్కిల్ డెవలప్‌మెంట్ ద్వారా లబ్ధిపొందిన అనేకమంది తమ నాయకునికి అండగా ఉన్నారన్నారు. సిపిఐ సభ్యులు కాలేష మద్దతు తెలిపారు.

ఓటర్ల ఇంటింటి పరిశీలన పూర్తి

తిరుపత టౌన్ : జిల్లాలో ఎస్ఎస్ఆర్ 2024 మేరకు ఓటర్ల జాబితా ఇంటింటి పరిశీలన పూర్తి చేసామని, 17,32,448 ఓటర్లను క్షేత్రస్థాయిలో పరిశీలించడం జరిగిందని జిల్లా కలెక్టర్ కె.వెంకటరమణా రెడ్డి తెలిపారు. ఎస్.ఎస్.ఆర్.2024 పై ప్రతివారం రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమీక్ష నిర్వహించడంలో భాగంగా గురువారం ఉదయం స్థానిక కలెక్టరేట్ లో రాజకీయ పార్టీల ప్రతినిధులతో, ఇ ఆర్ ఓ ల తో జిల్లా కలెక్టర్ సమావేశమయ్యారు. ఈ నెల 18 వరకు ఆన్ లైన్ అప్ డేట్ కొరకు ఎన్నికల కమిషన్ ఈ నెల 18 వరకు అవకాశం కల్పించిందని వివరించారు. పోలింగ్ కేంద్రాల రేషనలైజేషన్ ఈ నెల 20 న జరిగే సమావేశంలో రాజకీయ పార్టీల ప్రతినిధులకు వివరించి ప్రతిపాదనలు ఎన్నికల కమిషన్ కు పంపనున్నామని తెలిపారు. కమిషనర్ హరిత , డి ఆర్ ఓ పెంచల కిషోర్ , ఇఆర్ ఓ లు కనకనరసా రెడ్డి, కోదండరామిరెడ్డి, చంద్రముని , కిరణ్ కుమార్ పాల్గొన్నారు

స్విమ్స్ అత్యవసర విభాగంలో మార్పులు

తిరుపతి సిటి : స్విమ్స్‌ను టిటిడి పరిధిలోకి తీసుకున్న తరువాత అంతర్జాతీయ స్థాయికి తీసుకెళ్లేలా టిటిడి ఛైర్మన్, ఈవో, జెఇఒలు సలహాలు, సూచనలు ఇస్తున్నారు. ఈ నేపథ్యంలో అత్యవసర చికిత్స విభాగంలో మార్పులు చేపట్టారు. స్విమ్స్ సంచాలకులు డాక్టర్ ఆర్‌వి కుమార్, బర్డ్ ఆస్పత్రి ప్రత్యేకాధికారి డాక్టర్ రెడ్డెప్పరెడ్డి సమన్వయంతో స్విమ్స్ అత్యవసర విభాగంలో మార్పులకు శ్రీకారం చుట్టారు. విచ్చేసిన రోగులకు తక్షణమే వైద్యసేవలు అందించేలా చర్యలు తీసుకుంటున్నారు.

పకడ్బందీగా ముఖ్యమంత్రి పర్యటన ఏర్పాట్లు : కలెక్టర్

ప్రజాశక్తి - తిరుపతి టౌన్

రాష్ట్ర ముఖ్యమంత్రి వై ఎస్ జగన్ మోహన్ రెడ్డి ఈ నెల 18, 19 తేదీల్లో జిల్లాలో పర్యటించనున్న నేపథ్యంలో ముందస్తు ఏర్పాట్లు, భద్రతా చర్యలు పగడ్బందీగా చేపట్టాలని కలెక్టర్ కె.వెంకటరమణా రెడ్డి అన్నారు. గురువారం ఉదయం స్థానిక కలెక్టరేట్ లో జిల్లా అధికారులతో సమీక్ష నిర్వహించి దిశానిర్దేశం చేసారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ .ముఖ్యమంత్రి ఈ నెల 18న తిరుమల శ్రీవారికి బ్రహ్మోత్సవాల సందర్భంగా పట్టు వస్త్రాలు సమర్పించనున్నారని, ఈ సందర్భంగా తిరుపతి , తిరుమలలో పలు కార్యక్రమాల్లో పాల్గొంటారని అన్నారు. మార్కెట్ యార్డు వద్ద శ్రీనివాస సేతు ప్రారంభించి , టిటిడి ఉద్యోగులకు ఇంటిపట్టాలు మంజూరు కార్యక్రమంలో పాల్గొంటారు. అనంతరం తిరుపతి తాతయ్యగుంట గంగమ్మ తల్లిని దర్శించుకుని తిరుమల చేరుకొని గెస్ట్ హౌస్ లను ప్రారంభించి శ్రీపద్మావతి అతిధి గృహం చేరుకుంటారు. ఆనంతరం రాత్రి శ్రీవారికి పట్టు వస్త్రాలు సమర్పించి , ఈ నెల 19 న మరో మారు తిరుమల శ్రీవారిని దర్శించుకుని తిరుగుప్రయాణం కానున్నారని అన్నారు. ముఖ్యమంత్రి పర్యటనలో చిన్నపాటి లోపాలకు తావులేకుండా విధులు కేటాయించిన అధికారులు అప్రమత్తంగా వుండాలని అన్నారు. పర్యటన రహదారుల్లో బారికేడ్స్ ఏర్పాటు , భద్రత వంటివి పగడ్బంది గా వుండాలని అన్నారు. అనంతరం శ్రీనివాస సేతు ప్రారంభించనున్న ప్రదేశాన్ని అధికారులతో కలసి పరిశీలించారు. ఈ సమీక్షలో నగరపాలక కమిషనర్ హరిత , అడిషనల్ ఎస్ పి కులశేఖర్ , డి ఆర్ ఓ పెంచల కిషోర్ , ఆర్డిఒ లు కిరణ్ కుమార్ , చంద్రముని, ప్రోటోకాల్ డిప్యూటి కలెక్టర్ భాస్కర్ నాయుడు పాల్గొన్నారు.

18న శ్రీనివాస సేతు ప్రారంభం : కమిషనర్

ఈనెల 18న సోమవారం ప్రారంభోత్సవానికి సిద్ధమవుతున్న శ్రీనివాస సేతు పనులను గురువారం పోలీసు, ఇంజినీరింగ్ అధికారులతో కలిసి నగరపాలక కమిషనర్ హరిత పరిశీలించారు. నిర్మాణ పనులన్నింటినీ పూర్తి చేసుకుని సిఎం చేతుల మీదుగా సోమవారం ప్రారంభించేందుకు తుది దశ పనులను కమిషనర్ పరిశీలించారు. అదనపు ఎస్‌పి కులశేఖర్, ఈస్ట్ డిఎస్‌పి సురేంద్రరెడ్డి,ట్రాఫిక్ డిఎస్‌పి నరసప్ప మున్సిపల్ సూపరింటెండెంట్ ఇంజినీర్ మోహన్ మున్సిపల్ ఇంజినీర్ చంద్రశేఖర్, ఆప్కాన్ రంగస్వామి, ఎయికామ్ ప్రతినిధి బాలాజీ పాల్గొన్నారు.

తొలుత గంగమ్మగుడి దర్శనం

తిరుమల శ్రీవారి బ్రహ్మోత్సవాల సందర్భంగా స్వామివారికి పట్టు వస్త్రాలు సమర్పించడానికి విచ్చేసే ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి తొలుత తిరుపతి తాతయ్యగుంట గంగమ్మను దర్శించుకోనున్నారు. గత ఏడాదీ అలానే దర్శించుకున్నారని టిటిడి ఛైర్మన్ భూమన కరుణాకర్‌రెడ్డి గుర్తు చేశారు. గతంలో గంగమ్మ తల్లిని దర్శించుకున్న తరువాతే తిరుమల శ్రీవారిని దర్శించుకునే సంప్రదాయం ఉండేదన్నారు.

సంతృప్తికరంగా గరుడసేవ దర్శనం : ఈవో

తిరుమల : శ్రీవారి సాలకట్ల బ్రహ్మోత్సవాలు సెప్టెంబరు 18 నుండి 26వ తేదీ వరకు జరగనున్నాయని, ఇందులో భాగంగా సెప్టెంబరు 22న గరుడసేవకు విశేషంగా విచ్చేసే భక్తులందరూ సంతప్తికరంగా వాహనసేవను దర్శించుకునేలా ఏర్పాట్లు చేపడుతున్నామని టీటీడీ ఈవో ఎవి.ధర్మారెడ్డి తెలిపారు. తిరుమలలో జరుగుతున్న బ్రహ్మోత్సవాల ఏర్పాట్లను గురువారం

ఈవో అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఈవో మీడియాతో మాట్లాడుతూ బ్రహ్మోత్సవాల మొదటిరోజైన సెప్టెంబరు 18న ముఖ్యమంత్రి వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి రాష్ట్ర ప్రభుత్వం తరఫున శ్రీవారికి పట్టువస్త్రాలు సమర్పిస్తారని తెలిపారు. గరుడసేవ నాడు దాదాపు 2 లక్షల మంది భక్తులు గ్యాలరీల్లో వేచి ఉంటారని చెప్పారు. గరుడ సేవ దర్శనం కోసం ఇన్నర్ రింగ్ రోడ్డు, ఔటర్ రింగ్ రోడ్లలో వేచి ఉండే భక్తులను సుపథం, సౌత్ వెస్ట్ కార్నర్, గోవిందనిలయం నార్త్ వెస్ట్ గేట్, నార్త్ ఈస్ట్ గేట్ల ద్వారా గ్యాలరీల్లోకి అనుమతిస్తామని వెల్లడించారు. గరుడ వాహనాన్ని రాత్రి 7 గంటలకు ప్రారంభించి భక్తులందరూ దర్శించుకునేలా అర్ధరాత్రి 2 గంటల వరకైనా నెమ్మదిగా ముందుకు తీసుకెళతామని తెలియజేశారు.

శ్రీవారి ఆలయం నుండి వాహన మండపం, మాడ వీధులు, బేడి ఆంజనేయస్వామివారి ఆలయం, సుపథం, వైకుంఠం క్యూకాంప్లెక్స్-2 తదితర ప్రాంతాలను ఈవో పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు.

సాగు ఖర్చులు తగ్గితేనే ఆదాయం : ఎడిఎ

ప్రజాశక్తి - తొట్టంబేడు

సాగులో రైతులు అనవసర ఖర్చులు తగ్గిస్తేనే ఆదాయం పెరుగుతుందని జిల్లా వ్యవసాయ వనరుల కేంద్రం ఏ డి ఏ భాస్కరయ్య తెలిపారు. తొట్టంబేడు మండలం, పూడి గ్రామంలో, ఆత్మ సహకారంతో ఆయన రైతులకు శిక్షణ ఇచ్చారు. రైతులు వరిలో అధికంగా ఎరువులు వేసినా, పైరు అవసరమైన వరకే తీసుకొని, మిగతా వధాగా పోతుందని చెప్పారు. దీనివలన రైతుకు ఖర్చు తప్ప ఆదాయం పెరగదని తెలిపారు. రసాయన ఎరువులు, గుళికల మందులు, కలుపు మందులు అధికంగా వాడకం వలన భూమి జీవం కోల్పోతుందని చెప్పారు. శ్రీకాళహస్తి ఏ డి ఏ రమేష్ రెడ్డి మాట్లాడుతూ రబీకి రైతులకు అవసరమైన ఎరువులు ఆర్బికేల ద్వారా అందించడం జరుగుతుందని తెలిపారు. జిల్లా వనరుల కేంద్రం ఏఓ వేణుగోపాలరావు, ఇఫ్కో జిల్లా క్షేత్ర అధికారి మణి, మండల ఏఓ సురేంద్ర రెడ్డి, వ్యవసాయ సహాయకురాలు కవిత పాల్గొన్నారు.

తొలగించిన వారికి ఉపాధి చూపండి : సిఐటియు

ప్రజాశక్తి- తిరుపతి టౌన్

సిఐటియు ఆధ్వర్యంలో కలెక్టర్‌కు వినతి

ప్రాణాలకు తెగించి కరోనా సమయంలో రుయా ఆసుపత్రిలో విధులు నిర్వహించిన కార్మికులను ఏకపక్షంగా గతంలో తొలగించారని వారికి ఉపాధి కల్పించాలని సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి కందారపు మురళి ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ కు బాధితులు గురువారం వినతిపత్రం సమర్పించారు. 2018 - 2021వ సంవత్సరాల కాలంలో నక్షత్ర ఏజెన్సీలో ఎంఎన్ఓ, ఎఫ్ఎన్ఓ, డేటా ఎంట్రీ ఆపరేటర్లుగా 30 మందికి పైగా కార్మికులు విధులు నిర్వహించారని, రాష్ట్ర ప్రభుత్వం అకారణంగా పలువురిని ఉద్యోగాల నుంచి నిలిపివేసిందని అవకాశం ఉన్నప్పుడు తొలగించిన వారికి ప్రాధాన్యతనిస్తామని నాడు ప్రకటించారని, బాధితులు కలెక్టర్ కు తెలియజేశారు. ప్రస్తుతం రుయాలో పని భారం కారణంగా ఉద్యోగులను తీసుకుంటున్నారని ఆ స్థానంలో తమకు ప్రాధాన్యత ఇవ్వాలని వారు కలెక్టర్ కు విన్నవించారు. రుయా ఆసుపత్రి ఉన్నతాధికారులతో సమావేశం నిర్వహించి తొలగించిన వారిని తీసుకోవాలని ఆదేశాలు జారీ చేస్తామని జిల్లా కలెక్టర్ వెంకట్రమణారెడ్డి బాధితులకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు వి. నాగరాజు, విజయానంద్, సుబ్రహ్మణ్యం, బాపూజీ నాయక్, శంకర్రావు, రెడ్డి ప్రసాద్, సుబ్రహ్మణ్యం, కిరణ్ కుమార్, పురుషోత్తం, నాగరాజు పాల్గొన్నారు.

ఆహార వ్యర్థాల వల్లే...

నడకదారికి పులుల రాక

ప్రజాశక్తి - తిరుపతి బ్యూరో

అడవిలో ఉండాల్సిన చిరుతలు తిరుమల నడకదారుల్లో కనిపిస్తున్నాయంటే ఫుడ్‌కోర్టుల వల్లేనని అటవీ అధికారులు తేల్చారు. చిరుత పులులే అనుకుంటే వాటికి తోడు ఎలుగుబంట్లు బెంబేలెత్తిస్తున్నాయి. ఓ అంచనా ప్రకారం 50కిపైగా చిరుతలు, పదికి పైగా ఎలుగుబంట్లు ఉన్నట్లు అంచనా. క్రూర మృగాలు నడక మార్గాల వైపే ఎందుకొస్తున్నాయ్? అని పరిశీలించారు. దట్టమైన అడవి మధ్యన ఉండాల్సిన చిరుత పులులు, ఎలుగుబంట్లు. అసలెందుకు ఇక్కడికి వస్తున్నాయో కనిపెట్టేందుకు అధ్యయనం చేపట్టారు. ఆ స్టడీలో సంచలనమైన విషయం బయటపడింది. నడక మార్గాల్లో ఉండే ఫుడ్ కోర్ట్స్, ఆ రూట్‌లో ఆహార వ్యర్థాలను పడేయడమే అటువైపు చిరుతలు రావడానికి ప్రధాన కారణమంటున్నారు సీసీఎఫ్ మధుసూదన్‌రెడ్డి. ఎక్కడైతే ఫుడ్ కోర్ట్స్ ఉన్నాయో, ఎక్కడైతే ఆహార వ్యర్థాలను పడేస్తున్నారో అక్కడే చిరుతలు, ఎలుగుబంట్ల సంచారం ఉన్నట్టు తమ అధ్యయనంలో తేలిందన్నారు.

ట్రాప్ కెమెరాల్లో కూడా అక్కడే చిరుతల సంచారం కనిపించింది. ఆహార వ్యర్థాలను తినేందుకు వస్తోన్న జంతువుల్ని ఈజీగా వేటాడేందుకే చిరుతలు, ఎలుగుబంట్లు అక్కడికి వస్తున్నట్టు చెప్పారు. అందుకే, కాలిబాటలో ఆహార పదార్థాలను పడేయకుండా చర్యలు తీసుకుంటున్నట్టు ప్రకటించారు. ప్రస్తుతం 500 లకు పైగా హైక్వాలిటీ ట్రాప్ కెమెరాలతో మానిటరింగ్ జరుగుతోందని, త్వరలో ఎలివేటెడ్ వాక్‌వేస్, ఏరియల్ ఫుట్‌పాత్స్ ఏర్పాటుకు ఆలోచన చేస్తున్నట్టు చెప్పారు. కాగా, మరో చిరుత సంచారాన్ని గుర్తించామన్నారు. అయితే, లక్షితపై దాడిచేసిన చిరుతను బంధించేవరకు ఆపరేషన్ కొనసాగుతుందని సీసీఎఫ్ మధుసూదన్‌రెడ్డి స్పష్టం చేశారు.

రూ.600 కోట్లతో గోవిందరాజస్వామి చౌల్ట్రీస్ వద్ద...

అచ్యుతం, శ్రీపదం

ప్రజాశక్తి - తిరుపతి బ్యూరో

తిరుమల, తిరుపతిలో అందుబాటులో ఉన్న వసతిని మరింత పెంచేందుకు భారీ కార్యాచరణ సిద్ధం చేస్తోంది. అందులో భాగంగా రెండు భారీ వసతి సముదాయాలను టిటిడి నిర్మించబోతోంది. ఏకంగా రూ. 600 కోట్లను కేటాయించిన టీటీడీ 20 వేల మంది భక్తులకు ఒకే చోట వసతి కల్పించనుంది.

శ్రీవారి దర్శనానికి వచ్చే భక్తుల రద్దీ రోజురోజుకూ పెరుగుతోంది. తిరుమలతో పాటుగా తిరుపతిలోనూ వసతి గృహాల సంఖ్య ఉన్నా సరిపోవటం లేదు. వీటిని పెంచాలనే డిమాండ్ చాలా కాలంగా ఉంది. కొంత కాలం క్రితం తిరుమల కొండ పైన ఉన్న వసతి గృహాల్లో మరమ్మత్తులు నిర్వహించారు. ఎన్నో ఏళ్లుగా వినియోగంలో ఉన్న వాటిల్లో సౌకర్యాలు పెంచారు. ఇక తాజాగా జరిగిన పాలక మండలి సమావేశంలో వసతి సమస్య పరిష్కారం కోసం కీలక నిర్ణయం తీసుకున్నారు. రూ 600 కోట్లతో టిటిడి పాలకమండలి 20 వేల మంది భక్తులకు ఒకే చోట వసతి కల్పించేలా అధునాతన సౌకర్యాలతో వసతి గృహాలను అందుబాటులోకి తీసుకు రానుంది. అచ్యుతం, శ్రీపదం పేరుతో రెండు వసతి సముదాయాలను భక్తుల వసతి కోసం నిర్మించాలని నిర్ణయించింది.

తిరుపతి రైల్వే స్టేషన్ వెనుక ఉన్న గోవిందరాజస్వామి ఉచిత సత్రాలను తొలగించి వాటి స్థానంలో కొత్తగా వసతి సముదాయాలు నిర్మించాలని భావించింది. 1959లో అప్పటి తమిళనాడు ముఖ్యమంత్రి కామరాజ్ ప్రారంభించిన శ్రీ గోవిందరాజ స్వామి 2, 3 సత్రాలను తొలగించి అచ్యుతం, శ్రీపదం పేరుతో 20 వేల మంది యాత్రికులకు వసతి కల్పించేలా వసతి సముదాయాలు నిర్మించాలని నిర్ణయించింది. తిరుపతిలో టీటీడీకి చెందిన శ్రీనివాసం, మాధవం, విష్ణునివాసం తోపాటు పద్మావతి అతిథి గృహం భక్తులకు అందుబాటులో ఉన్నాయి. మరోవైపు రైల్వే స్టేషన్ వెనుక వైపు శ్రీ గోవిందరాజ స్వామి ఉచిత సత్రాలు, అలిపిరి వద్ద భూదేవి కాంప్లెక్స్ భక్తులకు అందుబాటులో ఉన్నాయి. అయినా, రద్దీకి అనుగుణంగా వసతి దక్కటం లేదు. 65 ఏళ్ల పాటు తిరుమల వెంకన్న దర్శనం కోసం వచ్చిన భక్తుడికి ఉచితంగా వసతి సేవను అందించిన శ్రీ గోవిందరాజస్వామి సత్రాల్లో రూ. 600 కోట్లతో అధునాతన వసతులతో తిరిగి టీటీడీ భక్తులకు అందుబాటులోకి తీసుకురావాలని నిర్ణయంచింది.

ముగిసిన శ్రీకాళహస్తీశ్వర స్వామి ఆలయ భూముల కౌలు వేలం

ప్రజాశక్తి - ఓజిలి: ఓజిలి మండలంలోని బట్టకనుపూరు గ్రామంలో వెలసిన శ్రీ జ్ఞాన ప్రసూనాంబ సమేత శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానం భూముల కౌలుకు వేలం పాట గురువారం ప్రశాంతంగా ముగిసాయి. గూడూరు డివిజన్ దేవాలయ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్ బాబు, ఈవో పి.శాంత రావు మాట్లాడుతూ శ్రీ జ్ఞాన ప్రసూనాంబ సమేత శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానంకు సంబంధించిన 71.46 ఎకరాలు ఆలయ భూములు కౌలుకు వేలం పాట నిర్వహించామన్నారు. గత ఏడాది ఐదు లక్షల 98 వేల 500 రూపాయలకు వేలంపాట నిర్వహించగా ఈ ఏడాదికి 7 లక్షల 84 వేల 500 రూపాయలకు వేలం పాట పాడారన్నారు. గత ఏడాది కంటే ఈ ఏడాది రూ. రెండు లక్షల రూపాయలు అధికంగా దేవస్థానంకు ఆదాయం వచ్చిందన్నారు. ఈ వేలం పాట కార్యక్రమంలో ఎంపీపీ గడ్డం అరుణారెడ్డి, దేవదాయ శాఖ సిబ్బంది ఇన్స్పెక్టర్ హరి రెడ్డి, అకౌంటెంట్ యుగంధర్, ఆలయ చైర్మన్ జయరాం రెడ్డి, వైసిపి నాయకులు గుడ్ల వెంకటరెడ్డి, రైతులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

ఎస్సి వర్గీకరణకు చట్టబద్ధత కల్పించాలి

ప్రజాశక్తి-యర్రావారిపాలెం: కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఇచ్చిన మాట ప్రకారం ఎస్సి వర్గీకరణకు చట్టబద్ధత కల్పించాలని ఎంఆర్పిఎస్, ఎంఎస్పి నాయకులు స్థానిక తహశీల్దార్ కార్యాలయం ఎదుట గురువారం నిరాహార దీక్ష చేపట్టారు. ఈనెల 18 నుండి 22 వరకు జరిగే పార్లమెంటు సమావేశంలో ఎస్సి వర్గీకరణకు చట్టబద్ధత కల్పించాలని తిరుపతి జిల్లా ఎంఆర్పిఎస్ కో ఇన్చార్జి వెంబడి రాధాకృష్ణ డిమాండ్ చేశారు. బడుగు బలహీన వర్గాల కోసం పార్లమెంటు సమావేశాలలో వెంటనే ప్రత్యేక చట్టాన్ని రూపొందించాలని ఎంఎస్పి తిరుపతి జిల్లా అధ్యక్షులు తురక అమరనాథ్ తెలిపారు. నిరాహార దీక్షకు మద్దతుగా మండల వీఆర్వోలు, రెవెన్యూ సిబ్బంది సంఘీభావం తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు పల్లిపాకు నాగరాజు, సుందుపల్లి రవి, మధు, నాగార్జున, వెంకటేష్, సుధాకర్ పాల్గొన్నారు.

నాడు నేడు పనుల తనిఖీ

ప్రజాశక్తి - పుత్తూరు టౌన్ : రూరల్ మండలంలోని పరమేశ్వర మంగళం జిల్లా పరిషత్ ప్రాథమిక పాఠశాలను తిరుపతి జిల్లా విద్యాశాఖ అధికారి వి శేఖర్ , మండల విద్యాశాఖ అధికారులు తిరుమల రాజు, బాలసుబ్రమణ్యం, సిఆర్సి ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు గురువారం నాడు నేడు పనులను తనఖీ చేసి సంతృప్తి వ్యక్తం చేశారు. నాడు నేడు పెండింగ్ పనులను త్వరలోనే పూర్తి చేయాలని, విద్యార్థు లకు మంచి సౌకర్యాలను అందించాలన్నారు. తాగునీరు, విద్యుత్తు మరుగుదొడ్ల నీటి సౌకర్యాలు వంటివి పూర్తిచేయాలన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఘనంగా హిందీ దినోత్సవ వేడుకలు

ప్రజాశక్తి-తిరుపతి(మంగళం): మంగళం పరిధిలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మంగళం ట్రెండ్స్ లో హిందీ దినోత్సవ వేడుకలను యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా మంగళం బ్రాంచ్ సౌజన్యంతో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు వ్యాసరచన, వక్తృత్వం, అంత్యాక్షరి, బాల గేయాలు, కవితలు, చిత్రలేఖనం, నాటకాలు, నృత్యం మొదలైన పోటీలను నిర్వహించామని పాఠశాల ప్రధానోపాధ్యాయులు సి. కేశవుల నాయుడు తెలిపారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన బ్యాంక్ అధికారి అభిమన్యు కుమార్, హిందీ ఆఫీసర్ మనోజ్ కుమార్ దాస్, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా మంగళం శాఖ మేనేజర్ కెవి.రమణ మాట్లాడుతూ హిందీ భాష ఔనత్యాన్ని విద్యార్థులకు వివరించారు. అనంతరం పోటీలలో ప్రతిభ కనబరచిన విద్యార్థులకు బహుమతులు అందించారు.

ప్రజాశక్తి - పుత్తూరు టౌన్ : జాతీయ భాష హిందీ చాలా గొప్పదని. గొల్లపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు జి భారతి హిందీ భాష ప్రథమ ఉపాధ్యాయులు కే శ్రీరాములు పేర్కొన్నారు. జాతీయ భాషా హిందీ దినోత్సవం పుత్తూరు మండలం గొల్లపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానో పాధ్యాయులు రాలు భారతి, హిందీ భాష ఉపాధ్యాయులు.కె శ్రీరాములు, చంద్రశేఖర్ అధ్వర్యంలో వేడుకలను గురువారం నిర్వహించారు. వందేమాతరం గీతాలాపనతో సభను ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయురాలు జి. భారత మాట్లాడుతూ జాతీయ భాష హిందీ చాలా గొప్పదని హిందీ నేర్చుకోవడం ద్వారా దేశ ఐక్యతను, యువతకు ఉపాధి అవకాశాలు సాధించవచ్చునని తెలిపారు. అనంతరం ఉపాధ్యాయులు యూనియన్. నాయకులు, శ్రీరాములు , జి. చంద్రశేఖర్ హిందీ భాష ప్రాముఖ్యతను వివరించారు.

ప్రజాశక్తి - గూడూరు టౌన్ : గూడూరు పట్టణంలోని సనత్ నగర్ లో ఏర్పాటై ఉన్న శ్రీ చైతన్య ఇంగ్లీషుమీడియం పాఠశాలలో ఘనంగా హిందీ దినోత్సవ వేడుకలు జరిగాయి. పాఠశాలలో హిందీ సంప్రదాయ వంటల ప్రదర్శన, చార్ట్ లు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమాల్లో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని ప్రతిభను చాటారు. అనంతరం పాఠశాల ప్రిన్సిపాల్ శ్రీనివాసులు మాట్లాడారు. ఈ కార్యక్రమం లో ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి -బుచ్చినాయుడు కండ్రిగ: హిందీ భాషా దినోత్సవాన్ని పురస్కరించుకుని మండలంలోని కల్లివెట్టు ఉన్నత పాఠశాలలో గురువారం వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా హిందీ ఉపాధ్యాయురాలు మాధవీలత హిందీ భాషప్రాముఖ్యతను వివరించారు. అనంతరం పిల్లలకు వివిధ పోటీల్లో ప్రతిభ చూపిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు.ఈ కార్యక్రమంలో ఇన్ చార్జి ప్రధానోపాధ్యాయులు సురేష్ బాబు, నాదెండ్ల మురళి, ఒబ్బుదేవి ప్రసాద్, వేణుగోపాల్, దాసు, జగన్నాథం పాల్గొన్నారు.

ప్రజాశక్తి - గూడూరు టౌన్ : గూడూరు పట్టణంలో హిందీ దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. రెండో పట్టణ పరిధి లోని వీరారెడ్డిపల్లి ప్రాంతం లో ఏర్పాటై ఉన్న వీ.ఎస్సార్ ఇంగ్లీషు మీడియం పాఠశాలలో హిందీ దినోత్సవం సందర్భంగా విద్యార్థులు చేసిన చార్ట్ ఎగ్జిబిషన్ ఆకట్టుకుంది. ఈ ఎగ్జిబిషన్ ను పాఠశాల కరస్పాండెంట్ అన్నపూర్ణ, డైరెక్టర్ బాలక్రిష్ణంరాజు తదితరులు తిలకించి విద్యార్థులను అభినందిం చారు. అనంతరం వారు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ శాంతకుమార్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి -రేణిగుంట : కేశవరెడ్డి ఈఎం స్కూల్ మా మండూరు నందు , గురువారం హిందీ భాషా దినోత్సవ కార్యక్రమం ఘనంగా నిర్వహించడం జరిగింది. కార్యక్రమంలో విద్యార్థులు ,మీరాబాయి ,అబ్దుల్ రహీం, తులసీదాసు, కబీర్ దాసు, మొదలగువారి వేషధారణలు వేసి, జాతీయ భాష హిందీ పట్ల వారికున్న గౌరవాన్ని వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా విద్యార్థులకు, వ్యాసరచన వక్తృత్వం ,మొదలగు పోటీలు నిర్వహించి, గెలుపొందిన వారికి బహుమతులు అందించారు. ఈ సందర్భంగా కేశవరెడ్డి విద్యాసంస్థల ఫౌండర్ చైర్మన్ కేశవరెడ్డి మాట్లాడారు.ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి - క్యాంపస్ : శ్రీ పద్మావతి మహిళా డిగ్రీ, పీజీ కళాశాలలో "జాతీయ హిందీ భాష దినోత్సవం" ను ఘనంగా గురువారం నిర్వహించారు. ముఖ్య అతిథిగా విచ్చేసిన కళాశాల ప్రిన్సిపాల్ డా.కె.మహదేవమ్మ ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించి, మాట్లాడుతూ 1949 సెప్టెంబర్ 14 రాజ్యాంగ సభచే హిందీని రాజభాషగా నిర్ణయించారని, భారత దేశం లోని రాష్ట్రాల మధ్య ఐక్యతకు హిందీ భాష వారధిలా పనిచేస్తుందని అన్నారు. హిందీలో కమ్యూనికేషన్ నైపుణ్యాలను, అనువాదం ప్రాముఖ్యతను, హింది భాష దినదినాభివృద్ధి, విశ్వ భాష గా హిందీ వికాసాన్ని వివరించారు. విశిష్ట అతిథిగా విచ్చేసిన మనోవిజ్ఞానశాస్త్ర అధ్యాపకులు డాక్టర్ ఉమారాణి మాట్లాడారు.

29న మహా ధర్నాను జయప్రదం చేయండి

- కెవిపియస్ జిల్లా ప్రధాన కార్యదర్శి డి అరుణాచలం

ప్రజాశక్తి -సత్యవేడు: దేశ వ్యాప్తంగా దళితులు ఎదుర్కొంటున్న అన్నిరకాల సమస్యలను పరిష్కరించాలనే ప్రధాన డిమాండ్ తో గల్లీ నుండి ఢిల్లీ దాకా దళితులను చైతన్యం చేయడం లో భాగంగా కెవిపియస్ నాయకత్వాన దళిత రక్షణ యాత్ర కార్యక్రమం నిర్వహిస్తున్నామని కెవిపియస్ జిల్లా ప్రధాన కార్యదర్శి డి అరుణాచలం గురువారం తెలిపారు. కెవిపియస్ నిర్వహిస్తున్న దళిత రక్షణ యాత్ర లో భాగంగా జిల్లా లోని అన్ని మండలాల్లోని ఎస్సీ కాలనీల నుండి పాదయాత్ర, రౌండ్ టేబుల్ సమావేశం, కరపత్రాల పంపిణీ చేసి దళితులను చైతన్య పరుస్తామని తెలిపారు. కేంద్రంలో ఉన్న బిజెపి మతోన్మాద విధానాలతో మనువాదాన్ని అధికారికంగా అమలు చేస్తూ దళితులను బానిసలుగా మార్చే ప్రయత్నం చేస్తోందన్నారు. అందులో భాగంగానే అభివృద్ధి మాటలు పక్కన పెట్టిన బిజెపి, కులం, మతం, సంప్రదాయం పేరుతో, తినే తిండి పేరుతో వైషమ్యాలను సృష్టిస్తూ తన రాజకీయ పబ్బం గడుపుకుంటోందన్నారు. ఆధిపత్య వర్గాల ఆగడాలు రోజురోజుకు మితిమీరుతున్నా వారిని కనీసం పోలీస్ స్టేషన్ మెట్లు కూడా ఎక్కనివ్వకుండా అధికార మదంతో అండగా నిలుస్తోందన్నారు. ప్రతిపక్ష సహకారం దొరుకుతోందేమో అని ఎదురుచూస్తున్న దళితులకు, పాలనకు సంబంధించి తామూ ఆ తానులోని గుడ్డలమే అన్నట్లు వ్యవహరిస్తున్నారన్నారు. పెరిగిపోతున్న ఈ ఆర్థిక, సామాజిక అంతరాలను బద్దలు కొట్టే విధంగా దళితులంతా ఒక్కటై ఐక్యంగా ఎదిరించాల్సిన సమయం ఆసన్నమైందన్నారు. సెప్టెంబర్ 29న విజయవా డలో జరిగే మహా ధర్నా ద్వారా దళిత శక్తి ఏంటో చూపాలని వారు పిలుపు నిచ్చారు. దళిత రక్షణ పాదయాత్ర లో దళితు లు నిరంతరం ఎదుర్కొనే సమస్య లే ప్రధాన అజెండా గా ఉంటుందని, దళిత సంఘా లు అంబేద్కర్ సంఘా లు, యువజన సంఘాలు, మహిళా సంఘాలు పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు.

ఏటీఎంలో గుర్తు తెలియని వ్యక్తుల చోరీ

ప్రజాశక్తి -తిరుపతి సిటీ: తిరుపతి రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలోగల ఓటేరు రోడ్డులోని ధనలక్ష్మి నగర్ లోని ఏటీఎం ను గుర్తు తెలియని వ్యక్తులు కట్టర్ తో పగలగొట్టి చోరీ చేసిన ఘటన గురువారం చోటు చేసుకుంది. పోలీసుల కథనం మేరకు గురువారం తెల్లవారుజామున మూడు నాలుగు గంటల ప్రాంతంలో కొంతమంది గుర్తు తెలియని వ్యక్తులు ఏటీఎం వద్దకు చేరుకొని, ఏటీఎంను గ్యాస్ కట్టర్ తో తొలగించి ఐదు నగదు బాక్సులను తీసుకుని ఉడాయించారు. అందరూ 30 లక్షలు వరకు నగదు ఉన్నట్లు బ్యాంక్ అధికారులు తెలిపారు. బ్యాంక్ అధికారులు ఫిర్యాదు మేరకు ఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు వేలు ముద్రలు సేకరించారు. ఈ మేరకు చంద్రగిరి డిఎస్పి ఆధ్వర్యంలో కేసు దర్యాప్తు చేపట్టారు.

ఫ్లై ఓవర్ బ్రిడ్జ్ నిర్మాణ పనులపై సమీక్ష

ప్రజాశక్తి - గూడూరు టౌన్ : ఆర్ అండ్ బి ఎలక్ట్రిసిటి అండ్ మున్సిపల్ అధికారులు సమన్వయంతో గూడూరు పట్టణంలో త్వరితగతిన ఫ్లై ఓవర్ బ్రిడ్జి నిర్మాణ పనులు ప్రారంభమయ్యేలా చర్యలు తీసుకుంటున్నామని గూడూరు నియోజకవర్గ ఎమ్మెల్యే వరప్రసాద్ పేర్కొన్నారు. గూడూరు రెండవ పట్టణంలోకి వెళ్లేందుకు నిర్మించిన ఫ్లైఓవర్ బ్రిడ్జ్ అసంపూర్తిగా గత 12 సంవత్సరాలుగా నిలిచిపోయింది ఇటీవల ముఖ్యమంత్రి పనులు ప్రారంభించడానికి నిధులు మంజూరు చేశారు. ఆక్రమణల తొలగింపు 90 శాతం పూర్తయింది. పనులు ప్రారంభం పై ఎమ్మెల్యే వరప్రసాద్ నివాసంలో మున్సిపల్ కమిషనర్ ఆర్ అండ్ బి అండ్ ఎలక్ట్రిసిటీ డిపార్టుమెంట్ అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వరప్రసాద్ రావు మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఫ్లైఓవర్ బ్రిడ్జి పనులకు అదనపు నిధులు మంజూరు చేశారని ఆక్రమణాల తొలగింపు కూడా పూర్తయిందని అన్నారు. రెండు కట్టడాల వారు కోర్టుకు, వెళ్లారని ప్రజలకు ఎంతో ఉపయోగపడే ఫ్లై ఓవర్ బ్రిడ్జి నిర్మాణానికి ఆక్రమణదారులందరూ సహకరిం చాలని కోరారు. అధికారులంతా సమన్వయంతో పనిచేసే త్వరితగతిన బ్రిడ్జిని పూర్తి చేయాలని ఆదేశించారు. ఈ సమావేశంలో మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వర్లు, ఆర్ అండ్ బి ఈ.ఈ రామాంజనేయులు, ఎలక్ట్రిసిటీ ఈఈ ఇస్మాయిల్ అహ్మద్,పాల్గొన్నారు.

గాలి కాలుష్యాన్ని నియంత్రించాలి:ఎమ్మెల్యే

ప్రజాశక్తి-తిరుపతి(మంగళం): వాతావరణంలో విపరీత మార్పులు చోటుచేసుకుంటున్నాయని కాలుష్యాన్ని నియంత్రించకపోతే భవిష్యత్తులో ప్రమాదాలు తప్పవని, ప్రజలు స్వచ్ఛందంగా కాలుష్య కారకాలను వీడాలని చిత్తూరు ఎమ్మెల్యే ఆరవ శ్రీనివాసులు సూచించారు. గురువారం ఆంధ్రప్రదేశ్ కాలుష్య నియంత్రణ మండలి, ప్రాంతీయ కార్యాలయం తిరుపతి, చిత్తూరు మున్సిపల్ కార్పొరేషన్ సంయుక్త ఆధ్వర్యంలో ఇంటర్నేషనల్ డే ఫర్ ఎయిర్ ఫర్ బ్లూస్కైస్ సందర్భంగా కాలుష్య నియంత్రణపై అవగాహన ర్యాలీ నిర్వహించారు. పర్యావరణ ఇంజినీర్ నరేంద్రబాబు మాట్లాడుతూ చిత్తూరు ముప్సిపల్ కార్పొరేషన్ సహకారంతో గత రెండు సంవత్సరాలుగా గాలిలో కాలుష్య కారకాలను గుర్తించి నియంత్రించి గాలి నాణ్యతను సామాన్య స్థితికి తీసుకరావడానికి కృషి చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో చిత్తూరు నగరపాలక సంస్థ మేయర్ అముద, అధికారులు కుమార్, శిల్ప, కార్పొరేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

ఇద్దరిపై కత్తితో దాడి

ప్రజాశక్తి తిరుపతి సిటీ: స్నేహితుల మధ్య చిన్నపాటి గోడతో కోపం దృక్తుడైన ఓ యువకుడు మరో ఇద్దరు యువకులు పై కత్తితో దాడి చేసి గాయపరిచిన ఘటన గురువారం తిరుపతిలో చోటుచేసుకుంది. పోలీసుల కథనం మేరకు స్థానిక నింద్ర నగర్లో కాపురం ఉండు బెనర్జీస్నేహితులతో మాట్లాడుతూ చిన్నపాటి . ఈ వాగ్వాదంలో కోపోద్రిక్తుడైన బెనర్జీ స్నేహితులైన యువలపై కత్తితో దాడి చేశాడు. ఈ ఘటనలో యువనే యువకుడికి భుజంపై గాయా లయ్యాయి, అవి అనే యువకుడికి కాళ్లపై గాయాలయ్యాయి. తీవ్ర గాయాలు పాయలైన వీరిని స్థానికులు రుయా ఆసుపత్రికి తరలించారు. అక్కడి నుంచి మెరుగైన సిక్స్ కోసం ఓ ప్రైవేట్ ఆస్పత్రికి తరలించారు. విషయం తెలుసుకున్న పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని వివరాలు సేకరించారు. పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

షిరిడీ సాయిబాబా ఆలయానికి బీరువా విరాళం

ప్రజాశక్తి-తిరుపతి(మంగళం): తిరుపతి న్యాయస్థానాల సముదాయంలోన షిరిడి సాయిబాబా ఆలయానికి నగరపాలక సంస్థ 29వ డివిజన్ కార్పొరేటర్ ఎం. ఆదిలక్ష్మి ఆమె కుమారుడు సాయి ప్రసాద్ జ్ఞాపకార్థం బాబా ఆభరణాల నిర్వహణ కోసం బీరువాను విరాళంగా అందించారు. గురువారం బీరువా తాళాలను ఆలయ గౌరవ అధ్యక్షులు ఎం.సునీల్ చక్రవర్తి, కార్పొరేటర్ నరసింహాచారికి అందించారు.

ఎమ్మెల్యేకు సన్మానం

ప్రజాశక్తి -రేణిగుంట : శ్రీకాళహస్తి నియోజకవర్గం ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్ రెడ్డికి ఘన సన్మానం లభించింది. గురువారం రేణిగుంట పట్టణంలోని వేణుగోపాలపురం వద్ద గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యేను అంబేద్కర్ బహుజన సంఘం రాష్ట్ర అధ్యక్షుడు అంబేద్కర్ స్టార్ కృష్ణ మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. ఎమ్మెల్యేను శాలువాతో స్టార్ కృష్ణ ఘనంగా సన్మానించి సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ కలపాటి హరి ప్రసాద్ రెడ్డి జడ్పిటిసి సంధ్యారాణి వైసిపి పట్టణ అధ్యక్షుడు ప్రభాకర్ సర్పంచ్ నగేషం వైసిపి సీనియర్ నాయకులు జువ్వల దయాకర్ రెడ్డి, వైసిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

విద్యార్థుల పాఠ్య పుస్తకాలు పరిశీలన



ప్రజాశక్తి-పాకాల: ఉపాధ్యాయులు చెప్పే పాఠాన్ని ముందుగానే ఇంటి దగ్గర సిద్ధపడి విద్యార్థులకు పాఠాలు చెప్పాలని పాకాల ఎంఇవో 2 లింగయ్య అన్నారు. ఆయన గురువారం మండలంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల దామల చెరువు నందు 5 వ తరగతి విద్యార్థుల తెలుగు సామర్థ్యాలను పరిశీలించారు. ఎల్లంపల్లి ప్రాథమిక పాఠశాల నందు 2 వ తరగతుల విద్యార్థుల వర్క్ బుక్స్ చూశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉపాధ్యా యులు పాఠాలు చెప్పిన వెంటనే దానికి సంబంధించిన వర్క్ బుక్స్ విద్యార్థుల చేత రాయించాలని అన్నారు. ఉపాధ్యాయులు సిలబస్ ను సకాలంలో పూర్తిచేయాలని అన్నారు.ప్రతి రోజూ తెలుగులో,ఇంగ్లీష్ లో పదాలు, వాక్యాలు నేర్పించాల్సిన అవసరం ఉందని అన్నారు.నీతి పద్యాలు, కథలు చెప్పించాలని కోరారు .కార్యక్రమంలో పాఠశాల ప్రధానో పాధ్యాయులు నాగరాజ, ఉపాధ్యాయులు సుబ్రమణ్యం, సురేష్ కుమార్, గోవిందయ్య, సి.ఆర్.పి. శ్రీనివాసులు పాల్గొన్నారు.

పిసిఓడిపై అవగాహన సదస్సు

ప్రజాశక్తి-తిరుపతి(మంగళం): తిరుపతి-కరకంబాడి మార్గంలో శ్రీ వెంకటేశ్వర కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్లో గురువారం మహిళలకు పాలిసిస్టిక్ ఓవరిన్ డిసీజ్(పిసిఓడి)పై అవగాహన సదస్సును నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ డాక్టర్ ఎన్.సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ మహిళలకు ఎస్విసిఈలో అధిక ప్రాధాన్యతను ఇస్తున్నామని, మహిళా సాధికారతకు కళాశాలలో పెద్దపీట వేస్తున్నామన్నారు. ఈ సదస్సుకు కాలిఫోర్నియాలో ఉన్న ఎన్హెచ్ఐ సంస్థలో శిక్షణ పొందిన డిల్లిరాణి వినోథ్ ధృవీకరించిన లైఫ్ అండ్ వెల్నెస్ కోచ్ కమ్ న్యూట్రీషియనిస్ట్ ద్వారా మహిళల ఆరోగ్య సంరక్షణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. కళాశాల ఉమెన్ ఎంపవర్మెంట్ సెల్ కోఆర్డినేటర్ డాక్టర్ కె.రేణుకా దేవి సమన్వయకర్తగా వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు, విద్యార్థినులు పాల్గొన్నారు.

అట్టహాసంగా క్రీడా పోటీలు ప్రారంభం

ప్రజాశక్తి -కోట : కోట మండలంలో ఏ వి కే ఆర్ జెడ్ పి పి ఉన్నత పాఠశాలలో స్థానిక ఎంఈ ఓ దారా మస్తానయ్య ఆధ్వర్యంలో క్రీడా పోటీలు గురువారం అట్టహాసంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బాలికలకు ఏర్పాటు చేసిన క్రీడా పోటీలను స్థానిక అధికారులు చేతుల మీదగా ప్రారంభించారు. మొట్టమొదటగా పరుగు పందేలు, స్పోర్ట్స్ కి చెందిన కొన్ని ఈవెంట్స్ ను నిర్వహించి ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాలను కేటాయించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కోట తహశీల్దార్ పద్మావతి, ఎంపీపీ దాసరిఅంజమ్మ, ఎంపీడీవో భవాని, ఎంపీటీసీలు షేక్ మొబిన్ భాష,దారా.సురేష్,షేక్. షంషుద్దీన్,సీనియర్ వైసీపీ నాయకులు చేవూరు నాగేశ్వరరావు, పలువురు పీఈటిలు, విద్యార్థినులు పాల్గొన్నారు.

రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన శాశ్వత ఉద్యోగుల జాబితాలో

ఔట్ సోర్సింగ్, ఆప్కాస్ ఉద్యోగులను చేర్చాలి

తిరుపతి ఎమ్మెల్యేకి జేఏసీ వినతి



ప్రజాశక్తి - క్యాంపస్ : రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన శాశ్వత ఉద్యోగుల జాబితాలో కాంట్రాక్టు, ఔట్సోర్సింగ్, ఆప్కాస్ తదితర ఉద్యోగులందరినీ చేర్చాలని తిరుపతి శాసనసభ్యులు, టిటిడి చైర్మన్ భూమన కరుణాకర్ రెడ్డి ని ఏపీ స్టేట్ గవర్నమెంట్ కాంట్రాక్ట్ అండ్ ఔట్సోర్సింగ్ టీచర్స్ అండ్ వర్కర్స్ జేఏసీ వినతి పత్రం ఇచ్చారు. ఈ సందర్భంగా జేఏసీ చైర్మన్ గండికోట నాగ వెంకటేష్ మాట్లాడుతూ ప్రస్తుత ముఖ్యమంత్రి , ఆనాటి ప్రతిపక్ష నేతగా వైయస్ జగన్మోహన్ రెడ్డి మాట్లాడుతూ తాము అధికారంలోకి రాగానే సమాన పనికి సమాన వేతనం చెల్లిస్తామని ప్రకటించారు.. కానీ నేటికీ ఔట్సోర్సింగ్ ఉద్యోగులకు సమానపనికి సమాన వేతనం అమలకు నోచుకోలేదున్నారు. కాంట్రాక్టు, ఔట్సోర్సింగ్, ఆప్కాస్, టైం స్కేలు, ఎన్ఎంఆర్, డైలీవేజ్, కంటింజెంట్ క్యాడర్ ఉద్యోగులను రెగ్యులర్ చేయాలని, ఆప్కాస్ ఉద్యోగులందరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అమలు చేయాలని డిమాండ్ చేశారు. యూనివర్సిటీ శాశ్వత ఉద్యోగుల రిటైర్మెంట్ వయస్సు 62 సంవత్సరాలకు పెంచాలని, పెన్షన్, రిటైర్మెంట్ బెనిఫిట్స్ ఇవ్వాలని, సాధారణ, అనారోగ్య సెలవులు, మెడికల్ లీవ్ లు ఇవ్వాలని, ఇపిఎఫ్, ఇఎస్ఐ పథకాలను కాంట్రాక్టు, పార్ట్ టైం, గెస్ట్ ఉద్యోగులందరికీ అన్ని పథకాలు అందేలా చూడాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆప్కాస్ ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు జి.చిన్నబాబు, సిఐటియు జిల్లా నాయకులు ఎస్ జయచంద్ర, డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి సుమన్, వ్యవసాయ కళాశాల కాంట్రాక్టు ఉద్యోగుల సంఘం అధ్యక్షురాలు పి.వరలక్ష్మి, చంద్రమ్మ, మునిలక్ష్మి, సుబ్బు తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో ఒకరికి గాయాలు

ప్రజాశక్తి -దొరవారిసత్రం: మండల కేంద్రంలోని కరెంట్ సబ్ స్టేషన్ సమీపన ఉన్న జాతీయ రహదారిపై గురువారం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఈగ రమేష్కు తీవ్ర గాయాలయ్యాయి. స్థానికుల కథనం మేరకు.. ఈగ రమేష్ స్వగ్రామం నేలపట్టు గిరిజన కాలనీకి చెందినవాడు. ఆయన భార్యతో కలిసి నాయుడుపేటకు వెళ్లి తిరిగి ఆటోలో వచ్చి తన స్వగ్రామానికి పోయేఅందుకు కరెంట్ సబ్ స్టేషన్ సమీపాన ఆటోలో నుంచి దిగి రోడ్డు దాటుతుండగా చెన్నై వైపు నుండి విజయవాడ వైపు వెళ్లే లారీ అతని ఢీకొంది. దీంతో రమేష్ అక్కడికక్కడే కుప్పకూలాడు. ఈ సంఘటనను చూస్తున్న చుట్టుపక్కల వారు వెంటనే ఎస్సై తిరుమల రావుకు తెలిపారు. ఎస్ఐ వెంటనే స్పందించి సంఘటన స్థలానికి చేరుకుని ప్రమాదంలో గాయపడిన క్షతగాత్రుని చికిత్స నిమిత్తం ఓ అంబులెన్స్ లో నాయుడుపేట ప్రభుత్వ హాస్పిటల్ కు తరలించారు . ఈ కేసును ఎస్ఐ తిరుమల రావు దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

తిరుపతి పారిశుధ్య నిర్వహణకు టిటిడి నిధులు ఇవ్వాలి..

ప్రజాశక్తి-తిరుపతి(మంగళం): తిరుమలలో ఉండే పారిశుధ్యం తిరుపతి నగరంలోనూ ఉండాలంటే టీటీడి నిధులు తిరుపతి పారిశుధ్య నిర్వహణకు ఇచ్చి సహకరించాలలని తిరుమల యువత టీటీడికి విజ్ఞప్తి చేసింది. గురువారం తిరుపతి ప్రెస్క్లబ్లో తిరుమల యువత ఆధ్వర్యంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా శేఖర్, కేశవ్, శ్రీను మాట్లాడుతూ టీటీడి ఇప్పటికే ఎన్నో ధార్మిక కార్యక్రమాలతో పాటు విద్య, వైద్యం, తిరుపతిలో గరుడ వారధి ఇలా అనేక వాటికి నిధులు మంజూరు చేస్తోందన్నారు. తిరుపతికి వచ్చే లక్షలాది శ్రీవారి భక్తులు, యాత్రికుల వల్ల తిరుపతిలో నగరపాలక సంస్థ నిర్వహించే పారిశుధ్య నిర్వహణకు టీటీడి సహకారం తప్పనిసరిగా మారిందన్నారు. సిబ్బంది కొరతతో పారిశుధ్యం నగరపాలక సంస్థకు ఒకింత భారంగా మారిన నేపథ్యంలో దాదాపు 16 వందల మంది పారిశుధ్య కార్మికుల అవసరం ఏర్పడిందన్నారు. తిరుపతిలో పారిశుధ్య నిర్వహణకు టీటీడి నిధులు ఇచ్చి సహకరిస్తే 16 వందల మందికి ఉపాధి లభిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో శరత్ యాదవ్, ప్రవీణ్ రాయల్, కిరణ్, జగన్, శ్యాం, పవన్, కిషోర్, సురేష్ పాల్గొన్నారు.

టిడిపి నాయకుల ప్రత్యేక పూజలు

ప్రజాశక్తి-యర్రావారిపాలెం: మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పై అక్రమంగా బనాయించిన కేసు నుండి త్వరగా విడుదల కావాలని మండల టిడిపి నాయకులు తలకోనలో గురువారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. 40 ఏళ్ల సుదీర్ఘ అనుభవంతో ప్రజా సేవ చేసి రాష్ట్రాన్ని అభివృద్ధి వైపు నడిపించన వ్యక్తి పై అక్రమంగా కేసులు బనాయించి రిమాండ్ కు పంపడం దారుణమని త్వరగా చంద్రబాబు రిమాండ్ నుంచి విడుదల కావాలని టిడిపి నాయకులుప్రార్థించి పూజలు చేశారు. ఈ కార్యక్రమం లో మండల టిడిపి నాయకులు, కార్యకర్తలు, మహిళలు పాల్గొన్నారు.

గడపగడపలో ఎమ్మెల్యేకు నీరాజనాలు

ప్రజాశక్తి -రేణిగుంట : శ్రీకాళహస్తి నియోజకవర్గం ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్ రెడ్డికి గడపగడపలో నీరాజనాలు అందుతున్నాయని వైకాపా పట్టణ అధ్యక్షుడు ప్రభాకర్ సర్పంచ్ నగేష్ అన్నారు. గురువారం రేణిగుంట పట్టణంలో వేణుగోపాలపురం నుండి జరిగిన గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్ రెడ్డి శివాలయం వద్ద పట్టణ అధ్యక్షుడు ప్రభాకర్ టెంకాయలు కొట్టి ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రభాకర్ మాట్లాడుతూ శ్రీకాళహస్తి నియోజకవర్గ ప్రజల ఆశాజ్యోతి పేద ప్రజల సంక్షేమ ప్రదాత ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్ రెడ్డి అని కొనియాడారు. గడపగడపలో ప్రజా సమస్యలు తెలుసుకుని వాటిని తక్షణమే పరిష్కరిస్తూ ప్రజల గుండెల్లో కొలవై ఉన్నాడని ఆనందం వ్యక్తం చేశారు. పట్టణంలో ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్ రెడ్డికి ప్రజలు గడపగడపలో అపూర్వ స్వాగతం పలికారు.

ప్రజా సమస్యల పరిష్కారానికే గడపగడపకు ప్రభుత్వం: నేదురుమల్లి

ప్రజాశక్తి -వెంకటగిరి రూరల్ : తిరుపతి జిల్లా వెంకటగిరి పట్టణంలోని 25వ వార్డు కంపాలెం లో గురువారం గడపగడప మన ప్రభుత్వం నిర్వహించారు. ఈ కార్యక్ర మంలో అవార్డు ప్రజలు, కౌన్సిలర్ పలమాల సుభావలి నేదురు మల్లీ రాంకుమార్ రెడ్డికి ఘన స్వాగతం పలికారు. అనంతరం ఆయన ప్రతి గడపకు వెళ్లి జగనన్న ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు అందరికీ అందుతున్నాయా? అని ఆప్యాయతతో అడిగి తెలుసుకున్నారు. దిశగా ప్రయత్నిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ శాతరాసి బాలయ్య పాల్గొన్నారు.

పేద పిల్లలకు విద్యాసామగ్రి పంపిణీ

ప్రజాశక్తి -ఏర్పేడు: మండలంలోని రాజుల పాలెం ఎస్టి కాలనీ నందు యువ నేస్తం అసోసియేషన్ ఆఫీస్ దగ్గర బెంగళూరులో సాఫ్ట్వేర్ ఉద్యోగి అయినటువంటి దేవి ప్రియాంక పుట్టినరోజు సందర్భంగా 40 మంది వేద పిల్లలకు విద్యా సామాగ్రిని పంపిణీ చేశారు. ఈ సందర్భంగా యువ నేస్తం అసోసియేషన్ వ్యవస్థాపకులుమధురాంతకం మునిశేఖర్ మాట్లాడుతూ దేవి ప్రియాంక గారికి వారి టీం తరపున, పిల్లల తరపున పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు. ఇదేవిధంగా ప్రతి ఒక్కరు పేదవారికి సహాయం చేయడానికి ముందుకు రావాలని కోరారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ అధ్యక్షులు వినోద్, మండల కోఆర్డినేటర్లు అరుణ, ముత్యాలమ్మ, విక్కీ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు బహుమతులు ప్రదానం

ప్రజాశక్తి -తొట్టంబేడు: మండలంలోని కాసరం గ్రామంలో జడ్పీ ఉన్నత పాఠశాలలో హిందీ దివస్ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థిని విద్యార్థులకు పోటీలు నిర్వహించారు. చిత్రలేఖనం, పాటలు, పోటీలు నిర్వహించారు. గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో ప్రధాన ఉపాధ్యాయులు షాషావలి, హిందీ ఉపాధ్యాయురాలు శోభారాణి, ఉపాధ్యాయులు జయప్రకాష్, వసుందర, తదితరులు పాల్గొన్నారు.

వినాయక చవితికి అనుమతి తప్పనిసరి: ఎస్ఐ

ప్రజాశక్తి -వెంకటగిరి : ఈనెల 18వ తేదీ జరగనున్న వినాయక చవితి పండుగను అందరూ సంతోషంగా జరుపుకోవాలని వెంకటగిరి ఎస్సై నరసింహారావు తెలిపారు. ఈ పండగకు వినాయకుని విగ్రహాలు ఏర్పాటు చేయడానికి తప్పనిసరిగా ఆ గ్రామ, వీధుల వినాయక కమిటీ సభ్యులు వెంకటగిరి పట్టణ పోలీసు వారి నుండి అనుమతులు తీసుకోవాలని కోరారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటన జరగకుండా తగు జాగ్రత్తలు ఆయా ఏరియా కమిటీ సభ్యులే బాధ్యత వహించాలన్నారు. ఎక్కడ పాట కచేరీలు, డాన్స్ ప్రోగ్రామ్లకు అనుమతులు లేవని అతిక్రమిస్తే చర్యలు తప్పవన్నారు. వినాయక విగ్రహాలు నిమజ్జనానికి తప్పకుండా ఏ సమయాలలో నిమజ్జనం చేస్తారో ఆ సమయాన్ని పోలీసుల దగ్గర ఇస్తున్న వినతి పత్రంలో పొందుపరచాలని సూచించారు.

హెల్త్ క్లినిక్ సెంటర్ కు బెడ్లు దాతృత్వం

ప్రజాశక్తి -కోట : కోట మండలం వెంకన్నపాలెం గ్రామంలో వైఎస్సార్ విలేజ్ హెల్త్ క్లినిక్ లో రోగుల సదుపాయం కొరకు కోట టౌన్ రోటరీ క్లబ్ అధ్యక్షులు జమ్మి ప్రసాద్,కార్యదర్శి షేక్. జలీల్ అహ్మద్ ఆధ్వర్యంలో ఇనుప బెడ్ లను అందించారు. అదేవిధంగా డిస్ట్రిక్ అసిస్టెంట్ గవర్నర్ మయూరి శ్యాంసుందర్ దాతృత్వంతో ఏర్పాటు చేసిన ఈ ఇనుప బెడ్ లను డిస్ట్రిక్ గవర్నర్ , రొటేరియన్ మానిక్ ఎస్.పవార్,శిల్పా పవార్ దంపతులు చేతులు మీదుగా వెంకన్నపాలెం గ్రామ సర్పంచ్ భర్త టీడీపీ నాయకులు కోకర్ల.మధుయాదవ్,హెల్త్ క్లినిక్ సిబ్బందికి అందజేశారు.కోట ఎంపీటీసీ లు షేక్.మొబీన్ భాష,షేక్. షంషుద్దీన్, శ్రీ ప్రగతి విద్యాసంస్థల చైర్మన్ పసుపులేటి కిషోర్,పాల్గొన్నారు.

సాంకేతికతతో సవాళ్లను ఎదుర్కోవాలి

- వెటర్నరీ వర్సిటీలో జాతీయ సదస్సు ప్రారంభోత్సవంలో కర్ణాటక వెటర్నరీ వర్సిటీ విసి డాక్టర్ కేసీ వీరన్న

ప్రజాశక్తి - క్యాంపస్ : గ్రామీణ ప్రాంతాలలోని వ్యవసాయం అనుబంధ రంగాలలో సుస్థిర అభివృద్ధిని సాధించే క్రమంలో ఆధునిక సాంకేతికతను వినియోగించుకోవడంలో ఎదురయ్యే సవాళ్లను సమర్ధవంతంగా ఎదుర్కోవాలని కర్ణాటక పశువైద్య విశ్వవిద్యాలయం ఉపకులపతి ఆచార్య కేసి.ఈరన్న పేర్కొన్నారు. శ్రీ వేంకటేశ్వర పశువైద్య విశ్వవిద్యాలయం పశు వైద్య కళాశాలలోని పశువైద్య విస్తరణ విభాగం ఆధ్వర్యంలో రెండు రోజుల జాతీయ సదస్సు గురువారం ప్రారంభమైంది. ఈ కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సామాజిక అంశాలు ఆర్థిక, సాంకేతిక అంశాల కన్నా ముఖ్యమైనవని పేర్కొన్నారు. సామాజిక అంశాలపై, సామూహిక అంశాలపై ఎక్కువ శ్రద్ధ వహించాలని సూచించారు. వెస్ట్ బెంగాల్ వర్సిటీ ఫిషరీస్ సైన్సెస్ ఉపకులపతి ఆచార్య శ్యాంసుందర్ మాట్లాడుతూ సుస్థిరమైన జీవనోపాధికి సంబంధించిన అంశాలపై విస్తరణ శాస్త్రవేత్తల కృషి చేయాలని పిలుపునిచ్చారు. శ్రీ పద్మావతి మహిళా విశ్వవిద్యాలయం ఉపకులపతి ఆచార్య డి. భారతి మాట్లాడుతూ సుస్థిరకతకు అనేక సవాళ్లు ఎదుర్కోవాల్సి ఉంటుందని ఈ సవాలలో ఎదుర్కొనే క్రమంలో ఆధునిక సాంకేతిక టెక్నాలజీని వినియోగించుకోవాలని సూచించారు. తమిళనాడు వెటర్నరీ వర్సిటీ విస్తరణ సంచాలకుల వి. అప్పారావు మాట్లాడుతూ పశుపోషణ ద్వారా పేదరికం ను 1.4 శాతం తగ్గించవచ్చని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సదస్సు అధ్యక్షులు వెటర్నరీ సైన్స్ డీన్ డాక్టర్ వీరబ్రహ్మయ్య, విస్తరణ సంచాలకులు డాక్టర్ వెంకట్ నాయుడు, ప్రిన్సిపాల్ డాక్టర్ జగపతిరామయ్య, కార్యక్రమ నిర్వాహకులు, విస్తరణ విభాగాధిపతి డాక్టర్ జి ఆర్ కే శర్మ, డాక్టర్ త్రివేణి, బోధన, బోధనేతర సిబ్బంది, శాస్త్రవేత్తలు, పరిశోధకులు పాల్గొన్నారు.

IN THE COURT OF THE HON'BLE IInd Addl. JUNIOR CIVIL JUDGE AT KADAPA.

O.S.No. 306/2022

Duvapati Veera Raghavulu, S/o. D.Subramanyam (Late), Door No.11/338, Peerusab Street, Kadapa, Y.S.R.District.
Note: Now Resident Address:
New Vishnu Apartment, Plot No.508, Sapthagiri Colony, Mangalam, Tirupati City, Balaji District.

Vs

Dupati Subramanyam, S/o (Late) D.Chinnabbi, Door No.20/1-449-D-1A, Korlakunta, Tirupathi Town, Balaji District.

NOTICE

పై నంబరు ప్రతివాదికి నోటీసుకు గాను 25/09/2023 తేదీన వాయిదా ఉన్నది. ప్రతివాదికి ఆక్షేపణలు ఉన్న ఎడల పై కోర్టులో ఉదయం గం॥10.30 లకు వాయిదాకు హాజరై తెలుపుకొనవచ్చును. లేనంతట పరోక్షంలో ఎక్స్పార్టీగా తీర్మానించబడును.

P. PRATHAP REDDY
వాది తరపు అడ్వకేటు

IN THE COURT OF THE PRINCIPAL SENIOR CIVIL JUDGE, TIRUPATI

E.P.NO.74/2019

O.S NO. 391/2013

V. Sudhakar, S/o V. Ramanjulu, Hindu aged about 45years Business, residing at D.No.6-12-15/A, K.B. Layout, Tirupathi. ......Decree Holder

Vs

N. Suresh @ Suresh Reddy, S/o Late N. Veeraiah, Hindu aged about 30 years, Business, residing at 13-3-344/65-A, Chinna Gangamma Gudi Street, Tirupati. ......Judgment Debtor

SALE NOTICE

The D Hr has filed the above Execution Petition for realization of the amount due under the Decree passed by the above Hon'ble Court on 22/10/2018. D Hr has sought for attachment of the Property before Judgment in I.A.No. 1032/2015 and brought the Property to Sale on 5/10/2023 before Hon'ble Prl. Senior Civil Judge Court, Tirupathi. If anyone wants to partcipate in the Auction to be held on 5/10/2023 before the Honorable Principal Senior Civil Judge, Court Tirupathi at 10:30 A.M., has to deposit the 1/4th of the Bid amount and poundage charges on the date of Sale.

SCHEDULE

Chittoor District - Balaji Regd. District - Tirupathi Sub-District - Tirupathi Town - Municipal area - T S No.4036 - Chinna Gangammagudi Street, House bearing D No.13-3-344/65/A, Consisting of Ground Floor, First & Second Floors with all Doors, Door frames Windows Etc.; Bounded on East: Road leading To Temple; West: Head Post office Compound Wall; North: Property of G Paradesi @ Paradesi Reddy; South: Site gifted to N Rohini and Ramesh Reddy; Within this E_W(Northern Side): 80 1/2 feet (24.552 Mts.), E_W(Southern Side): 74 1/4 ft (22.646 Mts.), N.S (Eastern Side): 13 1/4 ft (4.053 Mts.); N_S (Western Side); 17 ft (5.181 Mts) Total 1316 Sq.Feet or 146.22 Sq. Yards or 36.55 Ankanams,
D Hr. Value: Rs. 6,00,000/-
AminValue; Rs. 69,00,000/-
Market Value : Rs. 33,00,000/-

Sri. T. SRINIVASAN, B A , B.L,
Sri. T. GOKUL KRISHNAN, M.L., MBA
Smt. P.V.S. LAKSHMI, B.A., B.L.,
Smt. R. JAYA VANI, M.Com., L.L.B.,
Phone No. 0877-2221403, 9440272978
Advocates, 15, G. Car Street, Tirupati.